# Prathibha Awards Distributed for 2016-17 Students

తేది: 02.06.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వం అందించిన ప్రతిభా పురస్కారాలను వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ విద్యార్థులకు అందజేశారు. 2016–17 విద్యా సంవత్సరానికి సంబంధించి ద్రావిడ విశ్వవిద్యాలయంలోని 35 మంది ప్రతిభా పురస్కారాలకు ఎంపికయ్యారు. ఈ మేరకు రాష్ట్ర రాజధాని విజయవాడలో ప్రతిభా పురస్కారాలకు ఎంపికైన విద్యార్థులు ముఖ్యమంత్రి చేతులు మీదుగా అవార్డులను అందుకున్నారు. అయితే కొంత మంది విద్యార్థులు అవార్డుల స్వీకరణోత్సవానికి హాజరు కాలేదు. హాజరుకాని వారిలో ఇంగ్లీషు శాఖకు చెందిన కన్నన్ సహోరియా, టి.కమలలకు శనివారం ఉపాధ్యక్షుల వారి ఛాంబర్‌లో ఆచార్య ఇ.సత్యనారాయణ గోల్డ్‌మెడల్, ధృవీకరణ పత్రంతో పాటు ప్రభుత్వం అందించే రూ.20వేల చెక్కును అందజేశారు. అదేవిధంగా ప్రతిభా పురస్కారాలకు ఎంపికై అందుకోని విద్యార్థినీ విద్యార్థులు వర్శిటీ కులసచివుల ఛాంబర్‌లో సంప్రదించాలని కోరారు. దీంతో పాటు చెక్కులు సైతం అందుకోని విద్యార్థులు వర్శిటీకి విచ్చేసి అందుకోవాల్సిందిగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ రెక్టార్ ఆచార్య జి.బాలసుబ్రమణియన్, రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావులు పాల్గొన్నారు.



